**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 36 | ఆదివారం, మే 5, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8


## సీఎం మాటలతో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్నది: హరీశ్ రావు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందని, అసలు రాష్ట్రం దివాలా తీసిందని ఏ సీఎం అయినా చెబుతారా? అలా చెబితే ఎలా? అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ రంగంపై ఆధారపడిన లక్షలాదిమంది రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి బీజేపీలో చేరుతారని ప్రచారం సాగుతోందని... దీనిని ఎందుకు ఖండించడం లేదు? అని ప్రశ్నించారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశముందని, అప్పుడు బీఆర్ఎస్ కీలకంగా మారుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ చెరో ఎనిమిది సీట్లలో గెలిచేలా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. మోదీ ఆశీర్వాదం కావాలని కోరిన రేవంత్ రెడ్డి ఎనిమిది సీట్లలో బీజేపీని గెలిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విభజన జరిగి పదేళ్లవుతుందని, ఈ జులై నాటికి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కాలపరిమితి పూర్తవుతుందన్నారు. మరోసారి ఉమ్మడి రాజధానిగా చేయాలని సమైక్యవాదులు అంటున్నారని వ్యాఖ్యానించారు. మళ్లీ ఈ డిమాండ్ ఊపందుకుందన్నారు. రేవంత్ రెడ్డికి ఆంధ్రామూలాలు ఉన్నాయన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారని వ్యాఖ్యానించారు.రాష్ట్రం పరువు తీసేలా రేవంత్ రెడ్డి భాష, వ్యవహార శైలి ఉందని విమర్శించారు. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదన్నారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల ఆయన భాషను ప్రజలు ఆమోదించడం లేదని, యువతకు, భవిష్యత్తు తరానికి ఏం సందేశం ఇస్తున్నారు? అని ప్రశ్నించారు. రోజూ ప్రజల్ని కలుస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఒక్కసారి మాత్రమే కలిశారన్నారు. పార్టీ మారితే అనర్హత వేటు అని కాంగ్రెస్ మేనిఫెస్టో చెప్పిందని, కానీ బీఆర్ఎస్ నుంచి చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితను అక్రమ కేసులో అరెస్ట్ చేశారన్నారు.



# బీజేపీని పాతరేయాలి

### అరుణమ్మకు పేరు తెచ్చింది కాంగ్రెస్ కాదా?
### ఆమె పాలమూరు కోసం మోదీని ఏనాడైనా అడిగారా?
### వంశీచంద్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలి
### కొత్తకోట కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్/ మహబూబ్‌నగర్/ కొత్తకోట, మే 4 : 'ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పాలమూరులో బీజేపీని పాతరేయాలి. మహబూబ్‌నగర్ ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలి.' అని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని వనపర్తి జిల్లా కొత్తకోటలో శనివారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం మాట్లాడారు. పాలమూరు పెంచుకున్న బిడ్డని తానని చెప్పారు. మారుమూల నల్లమలలో పుట్టి, వనపర్తి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుకున్నానని, తాను మీలాంటి మధ్యతరగతి వాడినేనని అన్నారు. ఒక సామాన్యుడికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన సోనియమ్మ, కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునేందుకు పాలమూరు బిడ్డలంతా తనకు అండగా ఉండాలని, వంశీచంద్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఢిల్లీ నుంచి మోదీ వచ్చినా, గజ్వేల్ నుంచి కేడీ వచ్చినా పాలమూరులో కాంగ్రెసను ఓడించలేరని సవాల్ విసిరారు. వారంటే తనకు శత్రువులని, కానీ ఇంటివాళ్లే పరాయివాళ్లతో కలిసి కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. డీకే అరుణమ్మ తనపై రేవంత్ పగబట్టారని చెబుతోందని, ఆమెపైన తనకెందుకు పగ ఉంటుందని అన్నారు. ఆమెకు తనకు గెట్టు పంచాయితీ కూడా లేదన్నారు. అరుణమ్మ మోదీ చేతిలో చురకత్తిలా మారి కాంగ్రెసని ఖతం చేస్తానంటున్నారని, ఎందుకు కాంగ్రెసని ఖతం చేస్తారో చెప్పాలని నిలదీశారు. ఆమెని జడ్పీటీసీగా గెలిపించినందుకా?.. గద్వాల ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా చేసినందుకా, అరుణమ్మ అంటే దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చినందుకా?.. ఎందుకు కాంగ్రెసని ఖతం చేస్తారో చెప్పాలన్నారు. అరుణమ్మకు కాంగ్రెస్ ఏం అన్యాయం చేసిందని నిలదీశారు. చుట్టపు చూపులా వచ్చిపోయే మోదీని పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం ఏనాడైనా అరుణమ్మ అడిగారా?, ప్రాజెక్టులకు రిపేర్లు చేయాలన్న ఆలోచన వచ్చిందా?, ఆర్డీఎస్ పూర్తి చేసి నీళ్లిద్దామని అనుకున్నారా? అని నిలదీశారు. తనపై కేసులు పెట్టి భయపెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తానెందుకు భయపడతానని, గద్వాలలో కల్తీకల్లు దందాలు, క్రషర్ మిల్లులు, కాంట్రాక్టులు, సారా వ్యాపారాలు ఎవరివని ప్రశ్నించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలన్నా, వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా దక్కాలన్నా, పాలమూరుకు జాతీయ హోదా రావాలన్నా, ముదిరాజ్‌లు బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మారాలన్నా కేంద్రంలో వంశీచంద్‌రెడ్డి ఉండాలని, ఆయన్ని ఎంపీగా గెలిపించాలని కోరారు.

## ఊసరవెల్లి రంగులు మార్చినట్లు రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నారు: కేటీఆర్



ఊసరవెల్లి రంగులు మార్చినట్లు రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు తప్ప చేసిందేమీ లేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ డిసెంబర్ 9వ తేదీలోపు అన్నారని... ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి నిన్న సిరిసిల్లకు వచ్చినప్పుడు నాలుగు మంచి మాటలు చెబుతాడని భావించానని... కానీ నాలుగున్నర నెలలుగా మాట్లాడిన చిల్లర మాటలు, ఉద్దెర పనులు తప్ప చేసిందేమీ లేదు... మాట్లాడిందేమీ లేదన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా చేశారని, కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టామని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి కొన్ని కొత్త జిల్లాలను తీసేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార వికేంద్రీకరణ తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాయన్నారు. కొత్త జిల్లాలను కొనసాగించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ ప్రాంతంలో 3వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకులను కేసీఆర్ నిలబెట్టారని, కానీ ఇప్పుడు వారు ఆర్డర్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే నివాళులర్పించకుండా రేవంత్ రెడ్డి అవమానపరిచారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పులకు లెంపలు వేసుకోవాలన్నారు. పిచ్చివాగుడు కట్టిపెట్టి నేతన్నలకు ఆర్డర్లివ్వాలని డిమాండ్ చేశారు. నేతన్నల ఉసురు తగిలే దిక్కుమాలిన రాజకీయాలు బంద్ చేయాలని హితవు పలికారు.

## ఇతడికి ఎంత కొవ్వెక్కిందంటే పవన్ కల్యాణ్ కే సవాల్ విసురుతున్నాడు: కాకినాడలో చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు కాకినాడ ప్రజాగళం సభలో పాల్గొన్నారు. కాకినాడ ప్రజాగళం సభకు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే కేక పుట్టిస్తోందని అన్నారు. ఇది మనకు అత్యంత కీలక సమయం అని, మే 13వ తేదీన జరిగే పోలింగ్ రాష్ట్ర గతిని మార్చాలని పిలుపునిచ్చారు. సమయం లేదు... జాగ్రత్తగా ఉండాలి... ఇతరులను చైతన్యవంతులను చేయాలి... అబద్ధాలకోరు అయిన ఈ సైకో ముఖ్యమంత్రిని ఏం చేయాలి? అంటూ ప్రసంగం ప్రారంభించారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ది మొదటి నుంచీ ఒకటే మాట... వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు... అందరం కలవాల్సిన అవసరం ఉందని చెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని వివరించారు. నన్ను, పవన్ కల్యాణ్ ను ఎన్నో ఇబ్బందులు పెట్టారు... వాటన్నింటినీ మేం అధిగమించింది మీ బిడ్డల కోసమే అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## కొడాలి నానిని తిట్టాలనే కోరిక నాకు లేదు: పవన్ కల్యాణ్



వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానిని తిట్టాల్సిన కోరిక తనకు లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. కొడాలి నానిపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి శత్రుత్వం లేదని చెప్పారు. గుడివాడలో ఈరోజు పవన్ కల్యాణ్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వంగవీటి రాధా పెళ్లికి వెళ్లినప్పుడు కొడాలి నాని తనకు కనపడితే కలిశానని చెప్పారు. కొడాలి నాని నోరును కట్టడి చేయాలంటే గుడివాడలో కూటమి (టీడీపీ) అభ్యర్థి వెనిగండ్ల రామును గెలిపించాలని విన్నవించారు. మరోవైపు పవన్ ప్రసంగిస్తుండగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కొందరు ఆయన ఫొటోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... తనకు జూనియర్ ఎన్టీఆర్ ఫొటోలు కనిపిస్తున్నాయని చెప్పారు. ఎన్టీఆర్ అభిమానులు, రంగా అభిమానులు వారి ఫొటోలను చూపిస్తున్నారని.... అందరు హీరోల అభిమానులకు ధన్యవాదాలు అని చెప్పారు.



## ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే

నెల్లూరు : "నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడు. ఓ వైపు ఎన్డీఏలో కొనసాగుతూ మరో వైపు మైనార్టీలపై దొంగప్రేమ కురిపిస్తున్నాడు" అంటూ చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం సెంటర్‌లో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మైనార్టీలకు ఎప్పటికీ అండగా ఉంటా.. తాము 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. "వెనుకబాటుకు గురైన వారి రిజర్వేషన్లు తొలగించడం కరెక్టేనా?. ఆరునూరైనా ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే. ముస్లింలకు మత ప్రాతిపదికన 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేదు. వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చిన రిజర్వేషన్లు ఇవి. మళ్లీ ముస్లింల కోసం చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నాడు. చంద్రబాబు ఓ ముదిరిపోయిన తొండ. ఇది కాదా ఊసరవెల్లి రాజకీయం, ముస్లిం రిజర్వేషన్లకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారా?" అంటూ సీఎం జగన్ నిలదీశారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్తును నిర్ణయిస్తాయని.. మరో 9 రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగబోతుందని సీఎం అన్నారు. బాబు మోసాలకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా అంటూ పిలుపునిచ్చారు. లంచాలు, వివక్ష లేకుండా బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నాం. జగన్ పాలనలో అభివృద్ధి లేదని విష ప్రచారం చేస్తున్నారు." అని సీఎం జగన్ ధ్వజమెత్తారు.

# ఉపాధి హామీ కూలీలపై అధికారులు వేదింపులు మానుకోవాలి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 04,ఎండ తీవ్రతకు వడదెబ్బ తాకి హాస్పటల్ పాలైన ఉపాధి కూలీలుఉపాధి హామీ చట్టంలో ఉన్నది ఉన్నట్లు అమలు చేయాలిభారత ప్రజాతంత్ర యువజన సమైఖ్యా %ణ్ఖీ×% జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మధిర మండలం దెందుకూరు గ్రామ ఉపాధి హామీ కూలీల సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు పల్లెకంటి వెల్సన్,మద్దాల ప్రభాకర్ తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు పనిచేయాలని అధికారులు ఒత్తిడి చేసి వేధిస్తున్నారని నిన్న ఈరోజు ఉపాధి కూలీలు ఎండ తీవ్రతను తట్టుకోలేక, నిడలేక,తాగటానికి నీరు లేక వడదెబ్బ తాకి గుగ్గిల కామేశ్వరి,పరిమి జ్యోతి,నర్సింగ్ పేరమ్మ, కందుల పద్మ సొమ్మసిల్లి పడిపోయారని మధిర కెవిఆర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని వైద్యం కోసం ఖర్చయిన ఖర్చు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నడి ఎండలో పపనిచేసే ప్రదేశాలలో కూలీలకు సరైన సదుపాయాలు కల్పించడం లేదని పని ప్రదేశాలలో వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు పిల్లల తల్లులకు దివ్యాంగులకు, ఇతర కూలీలకు నీడ కోసం టెంట్లు సౌకర్యం కల్పించాల్సి ఉన్న కల్పించట్లేదని, దూర ప్రాంతాలకు పనిచేయడానికి వెళ్తే ఆటో సౌకర్యం కల్పించాల్సి ఉన్న ఉపాధి కూలీలే ఛార్జీలు పెట్టుకొని లేదా నడిసి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దివ్యాంగులకు ఉపాధి పని దగ్గర ప్రాంతంలో పని చూపించాల్సి ఉన్న అలా చూపించకుండా అధికారులు, ప్రభుత్వ%శీ% నిర్లక్ష్యం చేస్తూ దివ్యాంగులకు ఉన్న ప్రత్యేక చట్టాన్ని నీరు కార్చడం సిగ్గుచేటున్నారు. తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కూలి గిట్టుబాటు కావడం లేదని, నీడ,త్రాగునీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ సౌకర్యం లేక ఎండలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తాకి అనారోగ్యం పాలవుతున్నారని ఇది పూర్తిగా ప్రభుత్వ%శీ% మరియు ఉన్నతాధికారుల వైఫల్యమని విమర్శించారు.మేటిలు లేకపోవడం వల్ల హాజరు నమోదు, ఫోటోలు తీసే సమయంలో గందగోళ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. చేసిన పని స్లిప్పులు ఇవ్వాలని చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లించాలని,ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలన్నారు.కొలతలు, ఇతర నిబంధనలు లేకుండా కనీస కూలి 400 రూపాయలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్నది ఉన్నట్లు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మధిర మండల అభివృద్ధి (ఎంపిడివో )కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు పల్లెకంటి వెల్సన్ అల్లూరి నాగేశ్వరరావు,నరసింహారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## కేంద్రంలో అధికారంలోకి వచ్చేది త్యాగాల కాంగ్రెస్ బోధ మాధవరెడ్డి



జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలో రాహుల్ గాంధీ ల నాయకత్వాలను బలపరచాలని టి పి సి సి కార్యదర్శి బోద మాధవరెడ్డి మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మహేశ్వరం మండలం లో కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, పీసీసీ కార్యదర్శి జానకిరామ్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ బిఆర్ఎస్ ను కేంద్రంలో మతతత్వ విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని ఓడించి లౌకికవాద సుస్థిర ప్రజాస్వామిక పరిపాలన ను అందించే కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్యాగాల కుటుంబమైన కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ దేశ ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేశారని 2004 2009 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ఆధిక్యం సాధించిన సోనియా గాంధీ ప్రధాని పదవి త్యాగం చేసి మన్మోహన్ సింగ్ కు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. పెద్ద చరిష్మా ఉన్న వాజ్ పాయ్ లాంటి నేతకే ఓటమి తప్పలేదని అన్నారు. నెహ్రూ కుటుంబాన్ని కించపరుస్తూ ప్రజాస్వామ్యం రాజ్యాంగం పత్రికా రంగంపై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ఓటమి అప్పదన్నారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ 400 సీట్లు గెలుస్తామని బిజెపి దేశ ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతుందని, ఉత్తరాదిన ప్రభావం కోల్పోవడంతో దక్షిణాదిన పెంచుకునే ప్రయత్నం చేస్తున్న బిజెపి సీట్లు పెరిగే అవకాశం లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి శ్రీశైలం జాతీయ రహదారి చుట్టుపక్కల గ్రామాలు పట్టణాలు టౌన్ షిప్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండడంతో ఈ ప్రాంతానికి మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బంటు ధనంజయ్, కే శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## సిపిఎం దామరచర్ల మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్



దామరచర్ల మండలం.మే 4.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు బి కోటిరెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధికంగా రాహుల్ గాంధీ కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను మరియు ప్రజాతంత్ర వాదులను లౌకికవాదులను అన్ని వర్గాల ప్రజలను వారు కోరారు.మోడీ నాయకత్వంలోనే బిజెపి ప్రభుత్వము పది సంవత్సరాలుగా నియంతృత పరిపాలన కొనసాగిస్తూ దళితులు,మైనార్టీలు,రైతులు, కార్మికులు,మహిళలు,విద్యార్థులు హక్కులను కాలరాస్తూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అవలం బిస్తున్నారని అన్నారు.రైతు కార్మిక వ్యతిరేక చట్టం తీసుకువచ్చి దాదాపు 750 మంది రైతులు ప్రాణాలను బలి తీసుకున్నారని గుర్తు చేశారు.అదేవిధంగా మూడోసారి మోడీ ప్రభుత్వం పొరపాటున మరల అధికారంలో వస్తే మన పవిత్రమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా మార్చివేయాలని ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.కార్పొరేట్ శక్తులకు పనిచేసే ప్రమాదకరమైనటువంటి ఆలోచనలు బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఈ 10 సంవత్సరాల కాలంలో పూర్తిగా వారికే ఊడిగం చేసే పరిస్థితి కనబడుతోంది.కావున ఓటర్ మహాశివులందరికీ ఇట్టి విషయాలను తీవ్రంగా ఆలోచన చేసి నల్లగొండ జిల్లా పోరాటాల ఉద్యమాల పురిటి గరుడ అయినటువంటి నల్లగొండ జిల్లా నుండి సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.రాష్ట్రంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి నల్లగొండ జిల్లా ప్రఖ్యాతకతను కాపాడాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాప నాయక్,ఎర్రనాయక్,కోటిరెడ్డి,దయానంద్,బాల సైదులు,ఖాజా మొహిద్దిన్,శ్రీను,రవి,సుభాని తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రభు



జన సముద్రం న్యూస్ జమ్మికుంట మే 4:రిపోర్టర్ పల్లె సతీష్జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పల్లకొండ మైసయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబం ఆర్థిక సంక్షోభంలో పడటంతో తమ కుమారుడు పల్లకొంద సదయ్య బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు..ఆదివారం కీర్తిశేషులు మైసయ్య సంవత్సరికం కోసం వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా.... ప్రభు మాట్లాడుతూకీర్తిశేషులు మైసయ్య మడిపల్లి గ్రామంలోని అన్ని కులాల, అన్ని మతాల ప్రజలతో ఉండేవారాని ఆయన మరణించడం బాధాకరమని అన్నారు.ఆయన మరణించిన సమయంలో తమకు తెలియకపోవడం చేత వారి కుటుంబానికి అండగా నిలవలేకపోయానని తెలిపారు.సమాజంలో ఇలాంటి నిరుపేద బిడ్డలను ఆపదలో ఉన్నప్పుడు ఆడుకుంటూ మానవత్వం చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గంగారం మహేష్, మాడపాటి సురేష్, లోకిని శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సరుకులు అందజేసిన పాల భాస్కర్

యాదాద్రి భువనగిరి జిల్లా మే.4,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యముతో చింతకింది నరసింహ స్వర్గస్తులైనారు.కావున కీర్తిశేషులు గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పాల భాస్కర్ గాయపాక వారి కుటుంబానికి బియ్యమును మరియు పెరుగును ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ తలారి మల్లేష్,మెరుగు లక్ష్మీనారాయణ గౌడ్,వట్టిపల్లి కుమార్,యాకరి స్వామి,చింతకింది ముత్యాలు,నకిర్త శ్రీను, సత్యనారాయణ,టంగుటూరి గణేష్,మంద ఎల్లయ్య,సురువు భాస్కర్ గౌడ్,చింతల సురేందర్,కంటే మహేష్ యాదవ్,చెరుకు ఎల్లేష్ గౌడ్,యాకరి నరేష్ మీసేవ,పెద్ద రాముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## రఘునందన్ రావు గెలుపు ఖాయం

## జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ



జన సముద్రం న్యూస్, మే 4, , (పాపన్నపేట ) పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ బిజెపి శ్రేణులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయమని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్లసత్యనారాయణ అన్నారు అనంతరం ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారుకాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భికొండారాములు, సుంకరికిష్టయ్య, సుధాకర్ ఆకుల, మరియు బిజెపి పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## దేశవ్యాప్తంగా మోడీ పవనాలు వీస్తున్నాయి ....

## పాపన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు భికొండారములు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 4, (పాపన్నపేట ) పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం నాడుభి కొండ రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బోనాలు వీస్తున్నాయని యావత్ దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బిజెపి మండల అధ్యక్షుడు భి కొండ రాములు అన్నారు మండల కేంద్రమైన పాపన్నపేటలో బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు సుంకరి కిష్టయ్య, కుమార్, బెస్త దుర్గయ్య, ఆకుల సుధాకర్, మరియు వివిధ గ్రామాలబీజేపీ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 4:రిపోర్టర్ పల్లె సతీష్: హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గారిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాంగ్రెస్ తోనే సాధ్యమని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్..గ్రామ శాఖ అధ్యక్షుడు మొదతల సాంబయ్య ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొన్ని సమిరెడ్డి పానుగంటి కిరణ్ రెడ్డి రత్నాకర్ రెడ్డి ఎండి నూరుల్లా మాదం సమ్మయ్య ఇమ్మడి రాజశేఖర్ దాసి సదానందం ఇమ్మడి కుమార్ పాల్గొన్నారు



## యూత్ కాంగ్రెస్ నాయకులు త్యాగం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి ఘన నివాళులర్పించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్ర0 న్యూస్ ప్రతినిధి మధిర మే 04 వంగవీడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు త్యాగం సుధాకర్ రెడ్డి అకాల మృతి చెందగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ,,ఐలూరి సత్యనారాయణ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ వంగవీటి గ్రామ శాఖ అధ్యక్షులు ఓబులకృష్ణారెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి దర్శి కిరణ్ దర్శి కృష్ణ భూక్య రాంబాబు సిద్దిపోగు కోటేశ్వరావు తదితరులు పాల్గొనీ నివాళులు అర్పించారు



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాదవ సంఘం నాయకులు

దామరచర్ల మండలం.మే 4.(జనసముద్రం న్యూస్): మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా దామరచర్ల మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు యాదవ సంఘం అధ్యక్షులు పగిడి జీడయ్య యాదవ్,ఉపాధ్యక్షులు నన్నేబోయిన మల్లయ్య,కార్యదర్శి కానసాని సోమయ్య ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బత్తుల లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఇట్టి కార్యక్రమంలో అప్పనబోయిన వీరయ్య,పెద్ద గొల్ల కుర్ర వెంకన్న,ముడుసు సీతయ్య,జడల చిరంజీవి,చెవుల శ్రీను,కానసాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ ఎంపీ ప్రచారం . భీముని

## మల్లారెడ్డిపపెట్ , గ్రామం లో , కోడూరి. రవీందర్ రావు . పర్యటన

రాజన్న సిరిసిల్ల, జిల్లా. జన సముద్రం న్యూస్.ప్రతినిధి మే 4, భీముని మల్లారెడ్డి పేట్,విలేజ్. తెరాస,కోపరేట్. బ్యాంకు. చైర్మన్, డైరెక్టర్.. శ్రీ కోడూరి రవీందర్ రావు,,బా.రా.స ఎంపీ. ఎన్నికలప్రచారం నిర్వహించడం జరిగింది.బారాస. కార్యకర్తలు.. మండల.విలేజ్ కార్యకర్తలు.. జిల్లా గౌరవ అధ్యక్షులు. సేస్. సభ్యులు. ప్రచారంలో. పాల్గొనడం.జరిగింది. ప్రచారంలో.భాగంగా. బిముని మల్లారెడ్డిపేట్.ఉపాధి. కూలీల.వద్దకు. వెళ్లడం కలవడం. జరిగింది. తెరాస గవర్నమెంట్. ప్రవేశపెట్టిన. పథకాలు, ప్రజలకు ఏరుపంగా ఉపయోగపడ్డాయో, వివరణ ఇవ్వడం. జరిగింది, ఎంపీ. నామినేషన్. అభ్యర్థి. బా రాస అభ్యర్థి.అయిన. వినోద్ కుమార్, గారికి. ఓటు. వేసి. మెజార్టీతో. గెలిపించుకోగలరని కోరడం, జరిగింది, కోడూరు రవీందర్ రావు గారు. ఉపాధి కూలీలతో బారసా చేసిన.అభివృద్ధి. పనులు,, వివరించడం జరిగింది,వారి యొక్క ఇబ్బందులు. తెలుసుకోవడం, జరిగింది. సమస్యలపై. వీలైనంత తొందరగా. పరిష్కారాలు. సాల్వ్ అయ్యే విధంగా, కృషి చేస్తానని. పని. చేస్తానని చెప్పడం, జరిగింది, ప్రజల కష్టసుఖాల్లో., ఎల్లవేళలా. అందు బాటులో.ొఉంటానని , చెప్పడం. జరిగింది, ఎటువంటి. సమస్యలపై న ఎల్లవేళలసహ కారం. అందిస్తానని. ప్రజల పక్షానపని.చేస్తానని., కార్యకర్తలకు ప్రజల పక్షాన. సేవ లు.అందిస్తానని. కోడురి రవీంద్ర రావు గారు, ప్రసంగంలో. ప్రస్తావించడం జరిగింది ,

# ఫ్రూటెక్స్ ఎల్కతుర్తి (వరంగల్) మండి

**మొదటిసారి వేలానికి ముందే గ్రేడింగ్**

**భారత దేశ నలుమూల నుండి ఖరీదు దారులతో పారదర్శకత వేలం**

**ఎటువంటి అదనపు రుసుము లేదు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవచూపితే వరంగల్ హైదరాబాద్ పండ్ల మార్కెట్ తరహాలో ఎల్కతుర్తి మండలం అభివృద్ధి**





అభివృద్ధి దశగా అడుగులు వేస్తున్న ఎల్కతుర్తి మండలం ఫ్రూటెక్స్ ఎల్కతుర్తి (వరంగల్) మండి పండ్ల మార్కెట్ చుట్టూ నలుమూలల సిద్ధిపేట కమలాపూర్ హసన్ పర్తి అక్కన్నపేట హుస్నాబాద్ హుజురాబాద్ తదితర మండలాల నుంచి పండించిన పంటలను ఫ్రూటెక్స్ వరంగల్ మండికి అనే పేరుతో ఏర్పాటైన మార్కెట్ కు తీసుకొస్తున్న రైతులు భారతదేశ నలుమూలల నుండి ఖరీదారులతో పారదర్శకత వేలంలో రైతులకు లాభ సాటిగానే ధర పడుతుందని వర్షం వ్యక్తం చేస్తున్న మామిడి తోటల రైతులు రైతులు ఫ్రూటెక్స్ మండిలో ఖరీదారులకు సరుకు ముట్టజెప్పిన వెంటనే రైతులకు చెల్లిస్తున్న ఫ్రూటెక్స్ యాజమాన్యం ఫ్రూటెక్స్ యాజమాన్యాన్ని వివరణ అడగగా కరీంనగర్ నుంచి నూతనంగా వస్తున్నటువంటి నేషనల్ హైవేకు మహారాష్ట్ర బీహార్ చత్తీస్గడ్ తదితర రాష్ట్రాలకు మామిడి పండ్లను ఎగుమతులు చేయడం సులభతరంగా ఉంటుందని అదేవిధంగా కొద్ది కిలోమీటర్ల దూరంలోనే మరో నేషనల్ హైవేహైదరాబాద్ విజయవాడ ఖమ్మం తదితర ప్రాంతాలకు వెళ్ళడానికి సౌకర్యం ఉందని మరోవైపు హైదరాబాద్ బెంగళూర్ రాజస్థాన్ ఢిల్లీ మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు పోవడం కు సిద్దిపేట నుంచి సౌకర్యంగా ఉందని ఈ చుట్టుపక్కల రైతులు పండిస్తున్నటువంటి పంటకు ఎంతో దూరం నుండి నాందేడ్ వరంగల్ మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకునే పరిస్థితి ఉందని రైతులకు లాభసాటి ధరలను కల్పిస్తూ వారు పండించిన పంటకు ఎటువంటి రుసుము లేకుండా చెల్లిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ఫ్రూటెక్స్ మార్కెట్ కు తీసుకొస్తున్న రైతులను వివరణ కూడగా చాలా ప్రాంతాలకు వెళ్లి మామిడి పండ్లు తీసుకు వెళ్లినటువంటిని సరుకును వ్యాపారులు అన్న ధరకు ఇచ్చాల్సి వచ్చి ఉండేది. కూలీలకు ట్రాన్స్పోర్ట్ చార్జి తదితర ఖర్చులను కూడుకున్నట్టయితే ఏలాంటి లాభదాయకం. లేకపోయదని ప్రస్తుతం ఎల్కతుర్తిలో ఫ్రూటెక్స్ పండ్ల మార్కెట్ మండి పడటం చాలా సంతోషకరమైన విషయమని ప్రతి పండును గ్రేడింగ్ చేసి వాటికి తగ్గట్టుగా ధరలు పెడుతున్నారని తెలిపారు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్థానిక హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండలం కాబట్టి ఇలాంటి మార్కెట్ కు ప్రభుత్వమే సౌకర్యాలు కల్పించినట్లయితే చుట్టు నలుమూలల వ్యాపారులకు తెలంగాణప్రాంతానికి చెందిన రైతులకు లాభ సాటిగా మరియు ఖర్చులను తగ్గించే వీలుంటుందని అదే విధంగా ఫ్రూటెక్స్ వరంగల్ మండిలోరోజువారీగా 100 నుండి 150 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారని ఒక్కొక్క కూలికి ఎనిమిది వందల రూపాయలు చొప్పున చెల్లిస్తున్నామని ఉదయము మరియు రాత్రివేళ రెండు దశల్లో ఉపాధి కల్పిస్తున్నామని యాజమాన్యం రైతులు తెలిపారు.



## కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెల్చాల రాజేందర్ గెలుపుకై ప్రచారం చేస్తున్న తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి మే 4 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలం జగన్నాథపూర్ గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మూడవరోజు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ హాజరై ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి పొన్న ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చిర్ర సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు పెండ్యాల భాస్కర్, ఆరేపల్లి సమ్మయ్య, పెండ్యాల దేవేందర్, ఆరేపల్లి ఎల్లయ్య, ఆరేపల్లి రాములు, పంజాల రవి, పెండ్యాల సామెల్, పంజాల రమేష్, పంజాల స్వామి, పంజాల కనకయ్య, పంజాల పాండు బాబు, పంజాల శ్రీనివాస్, పెండ్యాల కృష్ణాకర్, పంజాల యాదగిరి, బొంత అనిల్, పెద్ద బోయిన కార్తీక్, పెద్ద బోయిన బిక్షపతి, కాంగ్రెస్ కార్యకర్తలు ,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు



## గోడిశాల గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి ప్రచారం

జన సముద్రం న్యూస్ సై దాపూర్ మే 4:రిపోర్టర్ పల్లె సతీష్ బి ఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని గొడి శాల గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేశారు..గతంలో ఎంపీ గా,తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా ఉపాధ్యక్షులు గా ఉండి కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చేసిన ఘనత మన వినోద్ కుమార్ గారిదే అని ఈ నెల 13 వ జరిగే పార్లమెంట్ ఎలక్షన్ లో కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలి వారు కోరారు..ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి కుమార్ స్వామి సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు, జనార్దన్ మీడిదొడ్డి నారాయణ, మూల రాములు, మొండయ్య తదితరులు పాల్గొన్నారు



## రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకుందాం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 04మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరడం జరిగింద. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కో కన్వీనర్ మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు జి వినోద్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్లు నర్సింహా రెడ్డి,చెన్నరెడ్డి,గుంజా శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జి ఎన్ వి సతిష్ కుమార్,గుండా నిరంజన్,సంతోష్ రాందాస్,బి కే శ్రీనివాస్,రఘుయాదవ్,పార్థసారథి,శ్యామ్ రావు,చిట్టి బాబు, పాల్గొన్నారు.



## ఘనంగా ఉమ్మడి నల్లగొండ మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మే 4 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,బీబీనగర్ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,వెంకిర్యాల ఎంపీటీసీ గందు వసంత బసవయ్య,రాఘవాపురం మాజీ సర్పంచ్ రక్తని స్వప్న కృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు బాలరాజు గౌడ్, కృష్ణారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ,మరియు చింతల భూపాల్ రెడ్డి,కుమార్,మహేష్,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే మాదిగల మద్దతు

## ఎమ్ ఆర్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ




జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :4 దేవరకొండపట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎమ్మెల్యే గారి నివాసం వద్దతెలంగాణ ఎమ్ ఆర్ పి ఎస్ ఇంచార్జ్ కంబాలపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్ ఆర్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని రాబోయే పార్లమెంటు మరియు ఎమ్మెల్సీ స్థానిక ఎన్నికలలో మాదిగ జాతి అంతా కాంగ్రెస్ పార్టీకి వెంటే ఉంటుందని ఆయన అన్నారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూదేశంలో బిజెపి పార్టీ నీచమైన రాజకీయాలు చేస్తుందని 400 సీట్లు పైగా వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ఆ పార్టీ ప్రచారం చేస్తుంటే ఇప్పటికైనా బహుజన జాతులు ఒక్కటే అంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంతగానో కష్టపడి బహుజన జాతి మేలు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాస్తే ఈ రోజు నీచానికి దిగజారి రాజ్యాంగాన్ని మారుస్తామని అనడం బిజెపి కి పేదల పట్ల ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఎమ్ ఆర్ పి ఎస్ మేడి పాపన్న ఆధ్వర్యంలో మద్దతు తెలపడం చాలా సంతోషమని ప్రభుత్వం మాదిగ జాతికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని, హరిజన, గిరిజనులను గతంలో ఆదుకున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ ప్రచార కార్యదర్శి జానయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఎర్ర యాదగిరి, నరసింహ, ఎర్ర వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆరెకండి యేసయ్య, మాతంగి హరికృష్ణ, ఆడెపుసతీష్ మాదిగ, ఎర్ర ఆంజనేయులు, మద్దిమడుగు సాయి, దున్న ముత్యాలు, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పని దినాలతో పాటు కూలి పెంచాలి

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :4పీఏ పల్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని దినాలతో పాటు రోజు కూలి పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు పీఏ పల్లి మండలం పోల్కంపల్లి గ్రామంలో ఉపాధి కూలీల ప్రదేశంలో ఇండియా కూటమి కాంగ్రెస్ నల్లగొండ జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి రఘువీర్ రెడ్డి మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాలఆధ్వర్యంలో రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కూలీల ఉద్దేశించి ఆనంద్ మాట్లాడుతూ వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తేవడం జరిగింది. నేడు బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం నిధులు కేటాయించకుండా తీసేసి ప్రయత్నం చేస్తుంది అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ ఎత్తివేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అవకాశం లేకుండా చేయాలని లౌకిక ప్రజాస్వామ్య వాదులందరూ ఏకమై బిజెపికి బుద్ధి చెప్పి ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమాలు కెవిపిఎస్ జిల్లా నాయకులు పేరుకే విజయ్ కుమార్ మండలి రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మూడవ చంద్రు నాయక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామలకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా మే.4,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డితో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,బీబీనగర్ ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి,స్థానిక ఎంపీటీసీ సభ్యులు గందు వసంత బసవయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాసరెడ్డి,చెరుకు బాలరాజు గౌడ్,చింతల భూపాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు అరిగే నర్సింహ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేష్ గెలుపు కొరకై పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

యాదాద్రి భువనగిరి జిల్లా మే.4,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతూ నాలుగు నెలలలోనే కాంగ్రెస్ విధానాలపై విసిగిపోయి మార్పు కోరుకుంటూ బిఆర్ఎస్ పార్టీ అయితేనే బెటరు,పార్లమెంటులో తెలంగాణ వాదము ఉంటుందని ఓటర్లు భారీగా స్పందిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ,దేవరకొండ శ్రీనివాస్,మెట్టు, బోయిని కృష్ణ రాంపల్లి కుమార్ పంజాల ఈశ్వర్ గౌడ్ కుశంగుల మురళి మచ్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ దీక్షలో పాల్గొన్న ఎస్సీ సెల్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.4,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి గారి ప్రీతం ఆధ్వర్యంలో హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్లో జరిగిన రాజ్యాంగ రక్షణ దీక్షలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్,తదితరులు పాల్గొని దీక్షలో పాల్గొన్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేష్ లిలోతీయా,రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం గార్లను పూలమాలలు కండువాలతో సత్కరించి దీక్షకు సంఘీభావం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు ఎనూతుల భాస్కర్,సురేష్,ఊదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పెన్షనర్స్ కార్యవర్గం సమావేశం పుట్టినరోజు వేడుకలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :4 స్థానిక దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సామాజిక సేవాసదనం నందు తాడిశెట్టి నరసింహ అధ్యక్షులు వారి అధ్యక్ష తన,కార్యదర్శి లయన్ అంకం చంద్రమౌళి పర్యవేక్షణలో మాసవారి కార్యవర్గం సమావేశం నిర్వహించడం జరిగినది. అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం బకాయి పడిన నాలుగు కరువుబత్యం 17.65 శాతం మంజూరు చేయాలని కోరినారు. అనంతరం అధ్యక్షులు తాడిశెట్టి నర్సింహా, సభ్యులు %ఖ% యాదయ్య, అప్పం వీరయ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్వీట్, తేనిరు, కూల్ డ్రింక్ వీరయ్య, యాదయ్య తెప్పించారు. మరియు నరసింహ అధ్యక్షులు మధ్యాహ్నం భోజనం హాజరైన సభ్యులు అందరికి ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ,కోశాధికారి పంగనూరి లింగయ్య ,ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శులు మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పడమటి శాంతకుమారి కార్యవర్గం సభ్యులు, సభ్యులు 30మంది పాలుగోన్నారు



## ఘనంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

దామరచర్ల మండలం.మే 4.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,అనంతరం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దామరచర్ల గ్రామపంచాయతీ సిబ్బందికి కూరగాయలు పంపిణీ చేశారు,మరియు దామరచర్ల బస్టాండ్ ఆవరణలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ప్రాథమిక ప్రైమరీ హెల్త్ సెంటర్లో పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,ఎంపీపీ నందిని రవితేజ,మాజీ సర్పంచ్ బంటు కిరణ్,మాజీ సర్పంచ్ అంజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి,సిద్దు నాయక్,కొమ్ము దాసు,కిషన్ నాయక్,శ్యాంసుందర్ రెడ్డి,అన్నెం కరుణాకర్ రెడ్డి,బారెడ్డి గోవింద్ రెడ్డి,పడిగేపాటి వెంకటరెడ్డి,డి జనార్ధన్,మన్నెం నాగయ్య,మోహన్ నాయక్,వెంకటేశ్వర్లు,షేక్ సుభాని,షేక్ గాలిబు,బొప్పూరి రామారావు,పాతులోత్ హనుమాన్ నాయక్,పరంగి సురేష్,కోటిరెడ్డి,గాలం వేణు,మధు,సందీప్,రాంబాబు,పవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఇండియా కూటమిని గెలిపించండి.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 4 :- వామపక్షాలు బలపరిచిన ఇండియా కూటమిని, ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డిని గెలిపించాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ మండల కార్యాలయంలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. రైతులకు తీవ్రమైన, నష్టమైన చట్టాలు తీసుకొచ్చి వందలాది మంది రైతుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న బిజెపి పార్టీని ఓడించడమే లక్ష్యంగా రైతులు ప్రచారాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యంగల ఆనందరావు , రైతు సంఘం మండల నాయకులు పారుపల్లి నరసింహా రావు, ఏలూరు రమేష్, ఏనుగు రవికుమార్, ఆకెన పవన్, దారగాని ముత్యారావు, నాగభూషణం, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## మానుకోట ఎంపీ అభ్యర్థి

## పోరిక బలరాం నాయక్ కి మాతృవియోగం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 4హన్మకొండ టీచర్స్ కాల్ని, కేంద్ర మాజీ మంత్రి వర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ తల్లి లక్ష్మి బాయ్ పరమవదించగా వారి పార్థ దేహానికి పులమల వేసి నివాళులు అర్పించాన మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఘణపురపు అంజయ్య..మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపెంద్రమ్ ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇనుగుర్తి సుధాకర్ టి పి సి సి ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు తదితరులు పాల్గొన్నారు

## రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలకు ఇవిఎం యంత్రాలను కేటాయించడం జరిగింది:జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే

యాదాద్రి భువనగిరి జిల్లా మే.4,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేటు కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ కేంద్రాలకు రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఇవిఎం యంత్రాలను కేటాయించడం జరిగింది.25 శాతం అదనంగా అదనంగా బాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,40 శాతం అదనంగా వివిప్యాట్లు కేటాయించడం జరిగింది.మొత్తం 2141 పోలింగ్ కేంద్రాలకు 8023 బ్యాలెట్ యూనిట్లు,2673 కంట్రోల్ యూనిట్లు,2994 వివిప్యాట్లు కేటాయించబడింది.ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 343 పోలింగ్ కేంద్రాలకు 1287 బ్యాలెట్ యూనిట్లు, 428 కంట్రోల్ యూనిట్లు, 480 వివిప్యాట్లు.మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు 1188 బ్యాలెట్ యూనిట్లు, 396 కంట్రోల్ యూనిట్లు, 443 వివిప్యాట్లు.భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్కు సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 963 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 359 వివిప్యాట్లు.నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు 1164 బ్యాలెట్ యూనిట్లు, 388 కంట్రోల్ యూనిట్లు, 435 వివిప్యాట్లు.తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 326 పోలింగే కేంద్రాలకు 1221 బ్యాలెట్ యూనిట్లు, 407 కంట్రోల్ యూనిట్లు, 456 వివిప్యాట్లు.ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 1158 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 432 వివిప్యాట్లు.జనగాం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 278 పోలింగ్ కేంద్రాలకు 1042 బ్యాలెట్ యూనిట్లు, 347 కంట్రోల్ యూనిట్లు,389 వివిప్యాట్లు కేటాయించడం జరిగింది.ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి ఇబ్రహింపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలోని గురునానక్ ఇనిస్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి చండూరులోని డాన్ బాస్కో జూనియర్ కాలేజీలో, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి అరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజీలో, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాములో,





ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఆలేరు ఇండోర్ స్టేడియంలో, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి జనగాం లోని సోషల్ వైల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఇవిఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో జరిగిన మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఇవిఎం యంత్రాలను సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగింది. ఇప్పుడు రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,జిల్లా ఉప ఎన్నికల అధికారి,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్,భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్,మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్,తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్. లత,జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి,డిప్యూటీ తహసీల్దార్ సురేష్,ఇ.డి.ఎం. సాయి కుమార్,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మహబుబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసంబ్లీ సెగ్మెంట్ల ఈవియంల రెండవ రాండమైజేషన్ పూర్తి: రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### సాధారణ పరిశీలకుల సమక్షంలో

పొలిటికల్ పార్టీలప్రతినిధుల అధ్వర్యంలో ఈవిఎం ల రెండవ రాండమైజేషన్ నిర్వహణ.




మహబుబాబాద్ , జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ 4 మే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన నిర్వహించ నున్న నేపధ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హలులో సాధారణ ఎన్నిల పరిశీలకులు రచిత్ రాజ్ సమక్షంలో వివిధ పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మహబుబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఏడు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని మహబుబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మహబుబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని 101 – డోర్నకల్ (ఎస్టీ)– అసెంబ్లీ సెగ్మెంట్ లో గల 264 పోలింగ్ బూత్ లకు 661 బ్యాలెట్ యూనిట్లు, 330 కంట్రోల్ యూనిట్లు, 366 వివి ప్యాట్ లను, 102 – మహబూబాబాద్ (ఎస్టీ) 287 పోలింగ్ బూత్ లకు 717 బ్యాలెట్ యూనిట్లు, 358 కంట్రోల్ యూనిట్లు, 398 వివి ప్యాట్ లను, వరంగల్ జిల్లా లోని 103– నర్సంపేట నియోజక వర్గం లో 283



పోలింగ్ బూత్ లకు 707 బ్యాలెట్ యూనిట్లు, 353 కంట్రోల్ యూనిట్లు, 396 వివి ప్యాట్ లను, 109– ములుగు (ఎస్టీ) లోని 307 పోలింగ్ బూత్ లకు 768 బ్యాలెట్ యూనిట్లు, 384 కంట్రోల్ యూనిట్లు, 430 వివి ప్యాట్ లను, 110– పినపాక (ఎస్టీ )లోని 250 పోలింగ్ బూత్ లకు 624 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 350 వివి ప్యాట్ లను, 111– ఏళ్ళందు (ఎస్టీ)242 పోలింగ్ బూత్ లకు 604 బ్యాలెట్ యూనిట్లు, 602 కంట్రోల్ యూనిట్లు, 338 వివి ప్యాట్, 119–భద్రాచలం (ఎస్టీ) 176 పోలింగ్ బూత్ లకు 450 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివి ప్యాట్లనుబియు లు, సియు లు మొత్తం 125 శాతం, వివి ప్యాట్లు 140 శాతంఆన్లైన్ ద్వారా ఈవియంల రెండవ రాండమైజేషన్ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్, మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

### - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు

తుంగతుర్తి ప్రతినిధి మే 4 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి. జాహంగీర్ ను గెలిపించాలని సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ ఎం పార్టీ నాయకులు కామ్రేడ్ వంజరి లక్ష్మయ్య, మరి పప్పుల నరసయ్య మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచార కార్యక్రమా నిర్వహించి మాట్లాడారు.అవినీతిపై పోరాటం చేస్తానన్న మోడీ ఇప్పుడు దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బిజెపిని మార్చాడని విమర్శించారు. వేలకోట్ల దందా కొనసాగిస్తూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు, అవినీతిపరులకు మొత్తం ప్రభుత్వ రంగాన్ని దారా దత్తం చేశారని ఆవేదన వెలుబుచ్చారు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.మరో మారు దేశంలో బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యం పోయి నియంతృత్వత్వం పెరుగుతుందని, రాజ్యాంగం, రిజర్వేషన్లు లేకుండా చేస్తారని అందుకే ఓటుతో బిజెపిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజల హక్కులను అమలు



చేయాలని, సాగు తాగునీరు అందించాలని, విద్యా, వైద్యము అన్ని వర్గాల అందాలని ప్రజల కోసం కోసం పోరాడే అభ్యర్థిని గెలిపిస్తే నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారని ఈ ఎన్నికల్లో ప్రజలందరూ ఒకసారి ఆలోచించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో.... జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, సోషల్ మీడియా బాధ్యులు జగదీష్,నర్సింగ్ రావు,మండల నాయకులు వంజరి వెంకన్న, విష్ణుమూర్తి, దేవరాజ్, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కు బిగ్ షాక్

### కాంగ్రెస్ పార్టీ లో చేరిన

### దేవర కొండ ముఖ్య నాయకులు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :4 దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ జడ్ పి టి సి మారుపాకల అరుణ సురేష్ గౌడ్ మరియు బీ అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్ గౌడ్ తో పాటు పలు గ్రామ సర్పంచ్లు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగిందని, గత పదేళ్ళలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు



అందలేదని దేవరకొండ ప్రజలు ఎంత నిర్లక్ష్యానికి గురయ్యారో నాకు తెలుసు అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించారు. ఆ హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించింది.10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఒరగబెట్టింది శూన్యం అని గమనించి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాజీనామాలు చేసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మాట తప్పే పార్టీ కాదు.ప్రతి ఇళ్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది.ఈ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి ని దేవరకొండ నియోజక వర్గం నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు.ఆగస్టు 15 నాటికి 2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేయడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భానుడి భగ భగ లు

### దేవరకొండ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### సామాజిక వేత్త,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :4దేవరకొండ పరిసర ప్రాంత ప్రజలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ పరిసర ప్రాంతంలోని పలు చోట్ల 46చి డిగ్రీల పైగా ఉష్ణోగ్రత నమోదు కావడం వలన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అధిక ఉష్ణోగ్రత ఉండడం వల్ల ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు ,వృద్దులు,తగు జాగ్రత్తలు తీసుకోవాలి.బయటకు వెళ్లి వచ్చిన తర్వాత అలసటగా అనిపించడం, శరీరం వేడి కావడం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చక్కెర ఉప్పు ద్రవాలతో పాటు శీతల పానీయాలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులకు వెళ్ళే వారు ఉదయమే వెళ్ళి త్వరగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. తప్పనిసరి అయితే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రాకుండా ఉండాలని కోరారు.



## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.4,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,ఎంపిటిసి-3 టంటం భార్గవ్,యువజన కాంగ్రెస్ నాయకులు టంటం రాఘవేందర్, ఉప్పలంచి శ్రీకాంత్,పొట్ట అంజి తదితరులు.



## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మే 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. మండలంలోని అడిగొప్పల గ్రామంలో వడ్డెర సామాజిక వర్గానికి చెందిన 20 వైసిపి కుటుంబాలు వైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరడం జరిగినది. వీరిని మాచర్ల నియోజకవర్గ ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వీరందరూ మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు,చల్లా సాయి శంకర్,చల్లా పెద్ది రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## 53,55 లో బూత్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన యాగంటి మల్లిఖార్జునరావు



జనసముద్రంన్యూస్, మే 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.03-05-2024 అనగా శుక్రవారం మాచర్ల పట్టణం లో సాయంత్రం 6 గంటలకు 53,55 బూత్ లలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయటం జరిగింది,ఈ ప్రచారం లో యాగంటి మల్లిఖార్జునరావు తో పాటు53,54 బూత్ ల ఇంచార్జ్ గుత్తికొండ సత్యనారాయణ , 55వ బూత్ ఇంచార్జ్ కోమటి వీరు, అలాగే బూత్ ఇంచార్జ్ లు దొడ్డ చంద్రశేఖర్, నిమ్మల శ్రీనివాసరావు మరియు టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసీపీ ఇలాకా మిరియాల లో జూలకంటి బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

జనసముద్రంన్యూస్, మే4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి మండలం. మండలంలోని మిరియాల గ్రామం వైఎస్ఆర్ సీపీ కి కంచుకోటగా ఉంది. కంచుకోటలో బ్రహ్మారెడ్డి కి మేళ తాళాలు, గజమాలతో ఆ ఊరి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ర్యాలీలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ... మిరియాల గ్రామాన్ని అభివృద్ధి చేసింది మా అమ్మ దుర్గాంబ. ఆమె ఎమ్మెల్యేగా చేసిన టైంలోనే మిర్యాల గ్రామానికి తారు రోడ్డు వేయటం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గ్రామంలో ఏమి అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. గ్రామ అభివృద్ధి కావాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.మాచర్ల నియోజకవర్గం లో అరాచకానికి, అభివృద్ధి మధ్య పోటీ జరుగుతుందని అభివృద్ధి కావాలంటే టిడిపిని గెలిపించాలని అరాచకం కావాలంటే వైసీపీని గెలిపించాలని బ్రహ్మ రెడ్డి అన్నారు. వైకాపా పాలనలో జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పథకాలు అంటూ ప్రజలకు ఇస్తూనే మరోవైపు నిత్యావసర వస్తువులు ధరలు, కరెంటు చార్జీలతో పాటు అన్ని రకాల పన్నులు విధించి దోచుకుంటున్నారని బ్రహ్మారెడ్డి ధ్వజమెత్తారు.

# ఆగిపోయిన అడవిపల్లి ప్రాజెక్ట్...? ఎండిపోయి బీటలు వారిన పొలాలు..?

### కన్నెర్రజేసి ఆగ్రహించిన రైతన్న..!! కిరణ్ కుమార్ రెడ్డికే జై అంటూ... కదం తొక్కిన పీలేరుతోపాటు పలు నియోజకవర్గాలోని, ప్రజలు

### కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తద్యమటున్న మేధావులు, విశ్లేషకులు






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 4 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా మరియు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం కలిగిరి మండలం..!! రైతు ముఖంలో చిరునవ్వే తన జీవిత గమ్యంమని, రైతుల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి "కిరణ్ కుమార్ రెడ్డనే చెప్పవచ్చు".... దీనికి ఒక ఉదాహరణగా తిరుపతికి వాయువ్యంగా 85 కి.మీ దూరంలో కె.వి.పల్లె మండలం..., చిత్తూరు-కడప అంతర్ జిల్లాల సరిహద్దుకు దగ్గరగా, ఏర్పాటుచేసిన "అడవి పల్లి ప్రాజెక్టు ఒకటి"... ఈ అడవిపల్లి ప్రాజెక్ట్ 1.413 టీఎంసీ, అడుగుల నీటిని కలిగి ఉందని!!. మూడు వైపులా కొండలమధ్య ఉన్న ఈ ప్రాజెక్ట్ 15-చ.కి.మీ. పరీవాహక ప్రాంతము మరియు శాశ్వతంగా బంజరు ప్రాంతాలలో 80,000 ఎకరాలకు సాగునీరు అందించగలదు..... చిత్తూరుజిల్లా కేంద్ర మండలాలకు ఈ ప్రాజెక్ట్ ఒక వరమని చెప్పవచ్చు. చిత్తూరు జిల్లా మొత్తానికి నూరు నుంచి నూటాయాభై సంవత్సరాల వరకు ప్రజ లకు త్రాగు నీరు, రైతులకు సాగునీరు, అందించేలా ముందస్తు ప్రణాళికలు రచించి భారీగా "హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో"... భాగంగా ఈ అడవిపల్లె జలాశయం ప్రారంభించడం అనేది ఒక వరంగా భావించవచ్చు..!! అనంతపురం జిల్లా , తంబళ్లపల్లె నియోజకవర్గంలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీరు చిత్తూరు జిల్లాలోకి ప్రవేశిస్తుండగా, ఒక బ్రాంచ్ కెనాల్ కూడా ఈ రిజర్వాయర్‌కు నీటిని తీసుకువస్తుందని, ఇక్కడ నుండి రెండు ఔట్‌లెట్లు ఉన్నాయని. వాయల్పాడు బ్రాంచ్ కెనాల్ 23 కి.మీల దూరంతో... పీలేరు నియోజకవర్గంలో 23,000 ఎకరాలకు నీరందించగలదని, పెద్దది 122 కి.మీ పొడవున్న నీవా బ్రాంచ్ కెనాల్ దీని ద్వారా పీలేరు, పుంగనూరు, పూతలపట్టు, నియోజకవర్గాలలోని 57,000 ఎకరాలకు నీరందుతుందని తెలుస్తోంది, అంతేకాక రెండవ కాలువ... కర్నూల్ జిల్లాలోని "హంద్రీ నది " నుండి ప్రారంభమై 900 కిలోమీటర్లు ప్రయాణించి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో ఎండిపోయిన " నీవా నదిలోకి" చేరి చివరకు నీటిని డంప్ చేయడం వలన తాత్కాలికంగా ప్రాజెక్ట్ యొక్క చివరి భాగం అవుతుందని తెలుస్తోంది... అంతేకాక దీనికి "వాయల్‌పాడు, మరియు నీవా బ్రాంచ్ కెనాల్స్‌లో" వరుసగా ఆరు మరియు ఐదు లిఫ్ట్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసినట్లు కూడా తెలిసింది. దాదాపు 8 వేల కోట్ల రూపాయల వెచ్చించి రూపొందించిన, ఈ అడవిపల్లి ప్రాజెక్టు ఆగిపోవడం ఎంతో దారుణమనే చెప్పుకోవచ్చు..? ఈ ప్రాజెక్టు పూర్తి అయి ఉంటే చిత్తూరు జిల్లా ప్రజలు మొత్తానికి నూరు నుంచి 150 సంవత్సరాలు వరకు త్రాగునీరు ..ఆ జిల్లా అంతటికే కాక చిత్తూరుజిల్లా చుట్టూ ఉన్న జిల్లాలలోని పలు నియోజకవర్గాలకు కూడా త్రాగు నీరు మరియు సాగునీరందించేదని, అక్కడ ప్రజానీకం చెప్పుకుంటుంటే మన మీడియాకే దిమ్మ తిరిగి, బొమ్మ కనపడే పరిస్థితి అయిందని చెప్పవచ్చు...! అంతేకాక కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా పరిపాలనకు, యోగ్యత కలిగినవాడని ఆయన పరిపాలన అందించినంతవరకు ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో, ప్రజలందరూ కూడా సుభిక్షంగా, సంతోషాలతో, ఉండేవారిని రాష్ట్రం విడిపోయి ప్రజల మనోభావాలు దెబ్బతినడంతో ప్రజల యొక్క అభిప్రాయాలు వారి నిర్ణయాలే తనకు శిరోధార్యమని, నిర్ణయించుకున్న కిరణ్ కుమార్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని... అప్పటినుంచి అభివృద్ధి కుంటుపడటమేకాక, అభివృద్ధి పనులన్నీ పూర్తిగా ఆగిపోయాయని, వాటిలో ఈ అడవిపల్లి ప్రాజెక్ట్ ఎంతో ప్రాధాన్యత సంచరించుకుందని అక్కడ ప్రజలు చెప్పకొచ్చారు. అయితే మధ్యలోనే ఆగిపోయిన ఈ అడవిపల్లి ప్రాజెక్ట్...! పునఃప్రారంభించి పూర్తి చేయాలని. పలుమార్లు పాదయాత్రలు చేసినా ఫలితం లేకపోయిందని తెలుస్తోంది, అదే కిరణ్ కుమార్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుండా... ఉన్న నాలుగు నెలలైనా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగి ఉంటే ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు, రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పదంలోకి తీసుకెళ్ళి ఉండేవాడని... కానీ ఇక్కడ రాష్ట్రం విడిపోయి ప్రజల మనోభావాలు దెబ్బతినడంతో ఆయన రాజీనామా చేయడం జరిగిందని, అక్కడ నియోజకవర్గ ప్రజలు మన మీడియాకు చెప్పకొచ్చారు. అడవి పల్లి ప్రాజెక్టును చిత్రీకరిస్తామని వెళ్లిన...! మీడియా బృందానికి, ఆ ప్రాజెక్టు చూస్తుంటే ఎన్నో మీటర్ల వెడల్పుతో నిర్మించిన ఆనకట్టయితేనేమి, పొలాలకు వెళ్లేందుకు కాలువలు అయితేనేమి, వందల టీఎంసీల నీటిని నిల్వ చేయడానికి కొండల నడుమ ఆ ప్రాజెక్ట్ ఎంతో సువిశాలంగా కనబడటమేకాదు, అది పూర్తి అయ్యిఉంటే ఆ జిల్లాలోని రైతులు ఎవరూ కూడా వర్షం కోసం కానీ... బోర్లు వేసుకుందామనే ఆలోచించే వారే కాదు... నీటి ఎద్దడే లేకుండా పోయేదని అర్థమయింది. ఆ ప్రాజెక్టు అడుగు భాగంలో ఉన్న నీటిని చూస్తుంటేనే కడుపు తరుక్కుపోవడమేకాదు, రైతు కుటుంబాలన్నీ కూడా 50 సంవత్సరాల వరకు అభివృద్ధిలో వెనక్కు వెళ్తున్నామని చెప్పుకోవచ్చు. కిరణ్ కుమార్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత.. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కాకుండా... ప్రజాల అభివృద్ధి కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, పాటుపడుతుంటే బాగుండేదని.. అలా కాక వారి స్వలాభాల కోసమే పదవులలోకి వస్తున్నారని.... ఈసారి అలా కాకుండా ప్రజా అభివృద్ధి సక్రమంగా జరగలేదని గమనించిన కిరణ్ కుమార్ రెడ్డి తిరిగి రాజకీయ రంప్రవేశం చేయడంతో...! ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటే.... ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీ పునః ప్రారంభం అవ్వడమేకాక ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి దేశంలో ప్రజలందరూ కూడా చర్చించుకునే విధంగా ఉంటుందని పలువురు మేధావులు, సైతం తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేసిన మరిన్ని అభివృద్ధి పనులు గురించి వచ్చే వార్తల్లో తెలుసుకుందాం..?

# సాధారణ ఎన్నికల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : జేసీ శ్యాంప్రసాద్



జనసముద్రంన్యూస్, మే 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు 101 మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండి, ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి కి మరియు అధికారులకు , పోలీసు సిబ్బంది కి, ఎన్నికల విధులకు హాజరగు నాన్ గవర్నమెంట్ ఉద్యోగులు డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, వీడియో గ్రాఫర్లు(ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ) పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుటకు గాను ఈ క్రింది తేదీలలో ఏర్పాటు చేయడమైనదని జేసీ శ్యాంప్రసాద్ తెలిపారు. 1) 5.3.2024 తేదీన పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు మరియు ఇతర పోలింగ్ అధికారులు. 6.3.2024 తేదీన డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, వీడియో గ్రాఫర్లు మరియు అత్యవసర సర్వీసుల్లో పనిచేసే 33 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు7.5.2024 తేదీన పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పించామని జేసీ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ ని మాచర్ల పట్టణం లోని రైలుగేటు పక్కన ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు ఏర్పాటు చేయడమైనదని అన్నారు . ఓటు అనేది రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని , ఆ హక్కు ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జేసీ శ్యాంప్రసాద్ ఓటర్లకు సూచించారు . ఏపీలో వంద శాతం వెబ్‌కాస్టింగ్‌తో కూడిన 14 సమస్యాత్మక నియోజక వర్గాలను ఈసీ ప్రకటించింది. ఈ నియోజక వర్గాల్లో సీఆర్పీఎఫ్ బలగాలు భారీ సంఖ్యలో దిగుతాయి. మాచర్ల, వినుకొండ,గురజాల, పెదకూరపాడు,ఒంగోలు, ఆళ్లగడ్డ, తిరుపతి, చంద్రగిరి, విజయవాడ సెంట్రల్,పుంగనూరు, పలమనేరు, పీలేరు,రాయచోటి,తంబళ్లపల్లె నియో జకవర్గాలు ఉన్నాయి.

# ఎల్‌జి పాలిమర్స్‌కు శ్రీసిటీలో కంపెనీ ఏర్పాటుకు అనుమతులు రద్దుచేయాలి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, మే4ఎపి రాష్ట్ర ప్రభుత్వం 2023లో ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ ఏర్పాటుకు పూర్తి అనుమతులు ఇవ్వడాన్ని సిఐటియు ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు తీవ్రంగా ఖండిరచారు. తక్షణమే శ్రీసిటీలో కంపెనీ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేసారు.శనివారం జగదాంబ వద్ద సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళంతో కలిసి నర్సింగరావు పత్రికా విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఎల్.జి పాలిమర్స్ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీలన్నీ ఏకగ్రీవంగా ఎల్‌జి యాజమాన్యాన్ని తీవ్రంగా తప్పుపట్టాయి. 1986 నుండి అనుమతులు లేకుండా ఎల్‌జి కంపెనీని దక్షిణకొరియా యాజమాన్యం నడిపింది. కాలం ముగిసిన ట్యాంకులు వాడటం వలన స్టైరెన్ లీక్ అయ్యి 12 మంది ప్రాణాలు బలిగొన్నా రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గులేకుండా మరల అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇప్పటికైనా శ్రీసిటీలో ఇచ్చిన అనుమతులను రద్దుచేయాలని లేని ఎడల ఆందోళన చేయవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.ఎల్‌జి పాలిమర్స్ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి. ప్రమాదం జరిగిన కాలంలో 12మంది మరణించడంతో పాటు గత నాలుగేళ్ళలో మరో 21మంది ప్రాణాలు కోల్పోయారు. 2020 మే నెలలో స్టైరెన్ గ్యాస్ పీల్చి చనిపోయిన ముగ్గరికి నేటికీ పాలిమర్స్ యాజమాన్యం నష్టపరిహారం ఇవ్వలేదు. స్టైరెన్ లీకేజీ వల్ల దీర్ఘకాల వ్యాధులతో వందల మందినేటికీ తీవ్ర ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు వాగ్ధానం చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నేటికీ నిర్మించలేదు. కనీసం నేడు పిహెచ్‌సి సౌకర్యం కూడా లేదు. వెంటనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని, అదే నెలలో చనిపోయిన యలమంచిలి కనకారావు, కడలి సత్యన్నారాయణ, పాల వెంకయ్యమ్మ అనే ముగ్గురు బాధితులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజల భద్రత మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం విస్మరించడమే. ఈ 4వ వార్షికోత్సవ సందర్భంగా, ఎల్‌జి పాలిమర్స్ లిమిటెడ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే బాధితులకు వైద్య, అర్థిక సహాయం అందించాలని మరియు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.



## ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న పోస్టరు విడుదల

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, మే4వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వున్న ఆఫీసు లో ఈ రోజు ఉదయం ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న పోస్టరు విడుదల చేశారు. ఎన్నికలపై బాలల్లో అవగాహన పెంచుతూ, వారి ద్వారా ఎన్నికలలో విలువలకు కట్టుబడి నిజాయితీగా ఓటు వినియోగించుకోవాలని పెద్దలను అభ్యర్థించేకు వి.సి.సి జిల్లాలో అన్ని జోన్స్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. బాలల కోసం కృషి చేసే వారికి ఓటు వేయాలని, అవినీతి అక్రమాలకు పాల్పడే వారిని తిరస్కరించాలని, రాష్ట్ర, దేశ శ్రేయస్సు తో పాటు, మత సామరస్యంతో వున్నవారికి ఓటు వేయాలని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ నీ కాపాడే వారికి ఓటు వేయాలని మో,, నినాదాలతో కూడిన పోస్టర్లు విడుదల చేశారు. రేపటి నుంచి అన్ని ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, కృష్ణారావు, నీలవేణి, కృష్ణవేణి, సత్యవతి, అలేఖ్య సరోజినీ, గణేష్, మణి, అప్పాలకొండ్ , కరుణ, యామిని, కాత్యాయిని, కుసుమ, పావని, దివ్య , అవున్యశ్రీ,, వారు పాల్గొన్నారు.



## రజక ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

జనసముద్రంన్యూస్,మే 4, మాచెర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంపట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం నందు మాచర్ల నియోజకవర్గ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మిట్టపల్లి లో రాములవారి కళ్యాణము ఉత్సవము

చిట్వేలు జనసముద్రం మే 4 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మిట్టపల్లి గ్రామంలో రాముల వారి కళ్యాణం జరగడం జరిగింది గ్రామంలోని ప్రజలందరూ చిన్న పెద్ద కులమత బేధాలు లేకుండా స్వామివారి కల్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి పునీతులు కావడం జరిగింది ఆ తరువాత గ్రామంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం కూడా జరగడంతో గ్రామంలోని ప్రజలందరూ కులమత బేధాలు కచ్చితంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలోని ప్రజలందరి కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా కళ్యాణానికి మరియు అన్నదాన కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది రాజకీయ పుర ప్రముఖులు కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈరా బత్తెన మల్లేశ్వరయ్య ఈరావత్తిన మహేశ్వర యామల యానాది కాకి శ్రీనివాసులు గ్రామ పెద్దలు పుర ప్రజలు పాల్గొన్నారు



## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తాం : జూలకంటి బ్రహ్మారెడ్డి

జనసముద్రంన్యూస్, మే 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి సంక్షేమం వారి అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలోని బ్రహ్మారెడ్డి నివాసంలో కొత్త పుల్లారెడ్డి గూడెంకు చెందిన సుమారు 150 కుటుంబాల వారు, హనుమాపురం తండా, గంగలకుంట నుండి 30 కుటుంబాల వారు, మాచర్ల మండలం భైరవునిపాడు నుంచి 4 కుటుంబాల వారు, వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారి ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాల వారీగా వర్గీకరణ చేపడతామన్నారు. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేసి బీసీలకు రక్షణ కవచంగా నిలబడతామన్నారు. ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. సామాజిక పెన్షన్ 4000 కు పెంచి ఇంటి వద్దనే అందిస్తామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్ సర్వీస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులకు సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద 20 వేలు అందిస్తామన్నారు. పార్టీలో చేరిన చేరిన వారిలో వెంకటేశ్వర నాయక్, లచ్చు నాయక్, హనుమంతు నాయక్, కంచర్ల శీను బాబుప్ల వీరయ్య, మాధవ్ నాయక్, బాణావత్ వెంకీ నాయక్,కేతావత్ రాముడు నాయక్ ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేయాలి

**ఈనెల 5, 6 తేదీలలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్**

**రాయచోటి మే 4: అన్నమయ్య జిల్లా**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 4 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లాలో ఆయా నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5, 6 తేదీలలో అన్నమయ్య జిల్లా నందలి నియోజకవర్గాలు మరియు జిల్లా కేంద్రంలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ను ఓటరుగా నమోదై ఎన్నికల విధుల్లో పాల్గొంటూ... దరఖాస్తు చేసుకున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఓటు కలిగిన వారందరూ ఆయా నియోజకవర్గాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో, అలాగే ఇతర జిల్లాలో ఓటు కలిగిన వారు జిల్లా కేంద్రంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి.వివరాలు:–ఈ నెల 5వ తేదీన : ఈ జిల్లాలోనే ఓటరుగా నమోదై... అన్నమయ్య జిల్లాలో పనిచేస్తూ... ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు, అంగన్వాడీలు.. తమ ఓటు ఉన్న "సొంత నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో (5.5.24న) పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి.అలాగే ఇతర జిల్లాలలో ఓటరుగా నమోదై... అన్నమయ్య జిల్లాలో పనిచేస్తూ... ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు, అంగన్వాడీలు... "రాయచోటి నందలి నేతాజీ సర్కిల్ వద్దనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో" (5.5.24న)పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి.ఈ నెల 6వ తేదీన :ఈ జిల్లాలోనే ఓటరుగా నమోదై... అన్నమయ్య జిల్లాలో పనిచేస్తూ... ఎన్నికల విధులలో పాల్గొంటున్న... పోలీసులు, ఆర్టీసీ డ్రైవర్లు, క్లీనర్లు, బి ఎల్ వో లు, సెక్టోరల్ అధికారులు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలు, అత్యవసర సేవల ఓటర్లు, మీడియా పర్సన్స్, ఎన్నికల విధులలో నియమితమైన వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు మరియు ఎన్నికల నిర్వహణలో ఉన్న ఇతర అధికారులు అందరూ తమ ఓటు ఉన్న సొంత నియోజకవర్గంలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో (6.5.24న) పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి.లిఅలాగే ఇతర జిల్లాలలో ఓటరుగా నమోదై... అన్నమయ్య జిల్లాలో పనిచేస్తూ... ఎన్నికల విధులలో పాల్గొంటున్న... పోలీసులు, ఆర్టీసీ డ్రైవర్లు, క్లీనర్లు, బిఎల్ఓలు, సెక్టోరల్ అధికారులు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలు, అత్యవసర సేవల ఓటర్లు, మీడియా పర్సన్స్, ఎన్నికల విధులలో నియమితమైన వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు మరియు ఎన్నికల నిర్వహణలో ఉన్న ఇతర అధికారులు అందరూ రాయచోటి నందలి నేతాజీ సర్కిల్ వద్దనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో (6.5.24న) పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి.లిపోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల చిరునామా1. 125–రాజంపేట : గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కూచివారిపల్లి, రాజంపేట.2. 127 – కోడూరు (ఎస్సీ) : హెచ్ఎంఎం హై స్కూల్ తాసిల్దార్ కార్యాలయం పక్కన, కోడూరు3. 128 – రాయచోటి: గవర్నమెంట్ హై స్కూల్ డైట్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, రాయచోటి.4. 162 – తంబళ్లపల్లె : జిల్లా పరిషత్ హై స్కూల్, అంగళ్లు, కురబలకోట మండలం.5. 163 – పీలేరు : గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, పీలేరు.6. 164 – మదనపల్లి : బీటి గవర్నమెంట్ కాలేజ్, మదనపల్లి.7. జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రం :– ప్రభుత్వ జూనియర్ కళాశాల, నేతాజీ సర్కిల్ వద్ద, రాయచోటిపోస్టల్ బ్యాలెట్ నిమిత్తం తీసుకురావాల్సిన పత్రాలు1. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్2. ఓటరు ఐడి కార్డు3. ఆధార్ కార్డు4. ఎంప్లాయ్ ఐడి కార్డ్జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.సార్వత్రిక

**Abstract of Facilitaion Centre for PO/APO/OPO/Micro Observers**

| S.No | Room Numbers | P.S. No From | P.S. No To | Male | Female | Total |
|---|---|---|---|---|---|---|
| 1 | Room No.1 | 1 | 60 | 124 | 46 | 170 |
| 2 | Room No.2 | 60 | 105 | 100 | 70 | 170 |
| 3 | Room No.3 | 105 | 137 | 85 | 85 | 170 |
| 4 | Room No.4 | 137 | 156 | 83 | 87 | 170 |
| 5 | Room No.5 | 156 | 168 | 91 | 79 | 170 |
| 6 | Room No.6 | 168 | 197 | 83 | 87 | 170 |
| 7 | Room No.7 | 197 | 227 | 79 | 91 | 170 |
| 8 | Room No.8 | 228 | 248 | 98 | 72 | 170 |
| 9 | Room No.9 | 248 | 286 | 75 | 112 | 187 |
| Total | | | | 818 | 729 | 1547 |

# ఏపీ ఎం డి సి సంస్థలో...! నిర్వాసిత ఉద్యోగస్తులపై..? రాజకీయ ఒత్తిళ్లు తగవు

**ఉద్యోగఋఖిల కుటుంఖాలపై..!! హాజకీజు తిఖిళ్ల చ్చఋడం, ఋంచిది కాదు చీంటుఋ్న "వీన్ డి ఏ కూటమి'**

**కూటమి చీఖ్యేఘ్షల జోలిక్స ఋణేఖి.... తగిఋ గుణఋిఋం చ్వఋతాఋఋంటుఋ్న..!!**

**ఉద్యోగఋఖిలు కుటుంబ ఙఖ్యులు**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 4 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం లోని మంగంపేట గ్రామ పరిధిలో ఉన్నటువంటి, ఏ పీ ఎం డి సి సంస్థలో... నిర్వాసిత ఉద్యోగస్తులపై రాజకీయ ఒత్తిళ్లు ద్వారా ఎన్డీఏ కూటమికి నష్టం కలిగించే ఉద్దేశ్యముతో ఉద్యోగులపై... వివక్షతో. ..వ్యవహరిస్తూ వారి కుటుంబాలను ఒత్తిళ్లకు గురి చేయడం...? న్యాయం కాదని తెలుగుదేశం, మరియు భారతీయ జనతా పార్టీ, మరియు జనసేన పార్టీ నాయకులు, తమ అభ్యంతరాలను ఏపీఎండిసి..! సిపిఓ వారికి పత్రికా విలేకరుల సాక్షిగా తెలియజేయడం జరిగినది..ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన వారిపై కక్షపూరితమైన వేధింపులు "ఏపిఎం డిసి యాజమాన్యానికి".. తగవని కూటమి నాయకులు తెలియజేశారు. .ఇలాంటి చర్యలు మాని మంగంపేట నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఏపీఎండిసి బైరిటీస్ మైనింగ్ సరఫరాలో అవినీతి అక్రమాలపై రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని మంగంపేట ప్రజలకు, పలమరేజింగ్ మిల్లులకు, రాష్ట్రఆదాయం చేకూరుతుందని... ఎన్డీఏ కూటమి నాయకులు స్పష్టంగా తెలియజేశారు.

# కనివిని ఎరగని రీతిలో..!! "అనంత రాజుపేట పంచాయతీలో"... ప్రచార కార్యక్రమం

**ముక్కారూపానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా**

**మరియు ముక్కారూపానందరెడ్డి... సతీమణి వరలక్ష్మి వారి పెళ్లి రోజు సందర్భంగా...!! "అనంతరాజుపేట గ్రామ ప్రజలు శుభాకాంక్షలు"... తెలపడం జరిగింది**

అన్నమయ్య ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 4 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో మేజర్ పంచాయితీ అయినటువంటి అనంతరాజుపేట పంచాయితీ గ్రామ పరిధిలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి వారి సతీమణి "అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు" మరియు ముక్క సాయి విశాల్ రెడ్డి సతీమణి "ముక్క రిషిక రెడ్డి వారు" పాల్గొనడం జరిగింది అనంతరాజుపేట గ్రామ పరిధిలో " బలరామయ్య " ఇంటి వద్ద ఉన్న అమ్మవారిని పూజించుకొని అక్కడ నుండి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగినది ఈ ప్రచారానికి ఇసుకేస్తే రాళ్లు అంతమంది గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, రావడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నదని అక్కడున్న ప్రజలు తెలియజేశారు, రోజురోజుటికి ఉమ్మడి కూటమి అభ్యర్థి "ఆరవ శ్రీధర్ కి" ప్రజల్లో ఇంత మద్దతు లభిస్తుందని ఊహించని విషయం ముక్క వరలక్ష్మి వారు, ముక్క రిషిక రెడ్డి వారు, ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి అరవ శ్రీధర్ కు గాజు గ్లాస్ గుర్తుపైన... ఎంపీ అభ్యర్థి అయినటువంటి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి తామర పువ్వు గుర్తుపైన... ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పేరుపేరునా స్థానికులకి చెప్పడం జరిగినది, ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట పంచాయతీలో ఉన్నటువంటి తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలు నాయకులు అభిమానులు కులమత బేధం లేకుండా. తండోపా తండాలుగా ఈ కార్యక్రమానికి రావడం జరిగినది, అంతేకాక కోడూరు మండలం, ఓబులవారిపల్లి మండలం,




పుల్లంపేట మండలం వారు, బిజెపి ,తెలుగుదేశం ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.. ఈ కార్యక్రమం జరిగినంత సేపు ,అనంతరాజుపేటలో పండగ వాతావరణం నెలకొనేటట్లుగా....! వీధులన్నీ తెలుగుదేశం, జనసేన, బిజెపి ,జండాలతో జై జనసేన, జై తెలుగుదేశం ,జై బిజెపి ,అంటూ షోరెత్తిపోవడం జరిగినది



## ప్రజాస్వామ్యం పరిరక్షించుకోవాలంటే , నిజాయితీ పరులకు ఓటు వేయడం మన బాధ్యత

జన సముద్రం న్యూస్,04మే,అనంతపురం.ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక యన్.టి.అర్ సర్కిల్ నందు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె అల్తాఫ్ గారు మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరుస్తూ అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో మేధావులు మౌనంగా ఉండడం వలన అసాంఘిక శక్తులు పెచ్చారిల్లి పోతున్నారని దీన్ని ఆసరాగా చేసుకొని రాజకీయ నాయకులు ఓటర్లను కొనే ప్రయత్నం చేస్తున్నారు. సామాన్యులు తప్పని పరిస్థితులలో అమ్ముడు పోతున్నారు. అలా నోటుకు ఓటును అమ్ముకోకుండా నిజాయితీగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని అలా నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేసి తమ విలువైన హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా కోశాధికారి టీవీ రెడ్డి ,పి వి.ప్రసాద్ రెడ్డి ,బాలకృష్ణ,బాబు ప్రసాదు, అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం అఫ్జల్ ఖాన్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**



జనసముద్రం న్యూస్ మే: ప్రతినిధిమేడ్చల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక మంచి అవగాహన వచ్చిందని తప్ప కుండా మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అత్యదిక మెజారిటీ తో గెలవటం ఖాయమని సీనియర్ ఉద్యమ కారులు, సేవాదళ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. శుక్రవారం శామీర్ పేట్ లో నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్,ఎంపిటిసి డపు సాయి బాబా, మాజీ ఎంపిటిసి ఎమ్ మహేందర్ యాదవ్, జ్యోతి,వంగ నర్సింహా రెడ్డి లతో ఇంటింటి ప్రచారం లో అఫ్జల్ ఖాన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల అనూహ్య మద్దతు లభిస్తోందని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. కార్యక్రమంలో వీరి తో పాటు నాయకులు ఎమ్ ఆంజనేయులు, మేడి రవి, బాల్ రాం,మధు,వలపు ఎల్లం,బుచ్చి బాబు,కుమ్మరి వెంకటేష్,సోనీ, నిరుడు మహేందర్,యాదగిరి, బ,సోగాడ బాల్ రాజ్,దర్శన్ ,జూపల్లి వెంకటేష్ , షాఘంటి శ్రీనివాస్, మేడి భాస్కర్, గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.